వేణుమాధవ్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మిమిక్రీకి ప్రపంచ గుర్తింపు తెచ్చిన నేరెళ్ల

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 28 : మిమిక్రీకి పద్మశ్రీ నేరెళ్ల వేణుమాధవ్ ప్రపంచ గుర్తింపు తెచ్చారని బీఆర్ఎస్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్ అన్నారు. నేరెళ్ల వేణుమాధవ్ జయంతి సందర్భంగా హనుమకొండ పబ్లిక్‌గార్డెన్‌లోని నేరెళ్ల వేణుమాధవ్ విగ్రహానికి శనివారం పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రజనీకాంత్ మాట్లాడుతూ నేరెళ్ల 1947 నుంచి మిమిక్రీ ప్రదర్శనలకు శ్రీకారం చుట్టిన నేరెళ్ల అంతర్జాతీయ స్థాయిలో ఓరుగల్లు కీర్తి ప్రతిష్టలను పెంచారన్నారు. కార్యక్రమంలో నాయకులు సల్వాజీ రవీందర్‌రావు, ఖలీల్, బైరిపాక ప్రశాంత్, పోగుల రమేశ్, ముటికే రాజు, మహేశ్, రాజ్‌కుమార్, శ్రీనివాస్, గౌసుద్దీన్ పాల్గొన్నారు. అలాగే, గ్రేటర్ 5వ డివిజన్ హనుమాన్‌నగర్ ఫేజ్-1 కాలనీలో నేరెళ్ల వేణుమాధవ్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. మొట్ల మనోహర్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, వెంకటేశ్, రవి కిరణ్, అవినాష్, రాంచందర్, భార్గవ్, సాయి, సృజన్ పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఒంటిమామిడిపల్లి స్కూల్ విద్యార్థిని

ఐనవోలు, డిసెంబర్ 28 : రాష్ట్ర స్థాయి సీఎం కప్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఒంటిమామిడిపల్లి జడ్పీ పాఠశాల విద్యార్థిని ఎంపికైనట్లు హెచ్ఎం మంద సదానందం తెలిపారు. సీఎం కప్ పోటీల్లో భాగంగా జిల్లా స్థాయి జరిగిన సాఫ్ట్‌బాల్ పోటీల్లో 8వ తరగతి విద్యార్థిని రాజారపు వర్ష అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. మెదక్ జిల్లాలో జరుగుతున్న పోటీల్లో హనుమకొండ జిల్లాకు ప్రాతినిధ్యం వహిస్తోంది. ఈ సందర్భంగా వర్షను హెచ్ఎంతోపాటు తల్లిదండ్రుల కమిటీ చైర్మన్, సభ్యులు, ఉపాధ్యాయులు అభినందించారు.

రాజారపు వర్ష

రిటైర్డ్ హెచ్ఎంకు సన్మానం

ఐనవోలు, డిసెంబర్ 28 : మండలంలోని పున్నేల్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల హెచ్ఎంగా పనిచేసి ఉద్యోగ విరమణ పొందిన రాయరాకుల పరమేశ్వర్‌ను తోటి ఉపాధ్యాయులు ఏఎస్ఏపీ చైర్మన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. పరమేశ్వర్ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రగతికి ఎంతగానో కృషి చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రూ.20 వేల విలువ చేసే వాటర్ బాటిళ్లను విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి హెచ్ఎం, ఏఎపీసీ చైర్మన్, కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హెచ్ఎంను సన్మానిస్తున్న ఉపాధ్యాయుల బృందం

గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు

గిర్మాజీపేట, డిసెంబర్ 28 : గంజాయి తాగుతున్న ఇద్దరు యువకులపై కేసు నమోదు చేసినట్లు ఇంతెజార్‌గంజ్ సీఐ ఎంఏ షుకూర్ శనివారం తెలిపారు. వరంగల్ శాంతినగర్ నివాసి తోట శివనాగ(21) అతడి స్నేహితుడు సూర్జిద్‌నగర్‌కు చెందిన వంగ భరత్ సాయి(22) శాంతినగర్‌లోని చెరువుకట్ట వద్ద గంజాయి తాగుతున్నారు. పెట్రోలింగ్‌లో ఉన్న పోలీసు సిబ్బంది గమనించి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఇద్దరి నుంచి 120 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకొని, వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపటినట్లు సీఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

PLOTS FOR SALE

★80% బ్యాంకు లోన్‌తో వరంగల్ హైవే ఆనుకొని గేటెడ్ కమ్యూనిటీ DTCP అప్రూవ్డ్ ప్లాట్స్, కంప్లీట్ CC రోడ్స్, ఎల్ఆర్ఎస్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, వాటర్ ట్యాంక్‌తో. సంప్ర: 8109994456.
NT-326623

★Hyd. హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, కొహెడ శ్రీమిత్ర, బాటసింగారం, తూప్రాన్‌పేట్, పోచంపల్లి శ్రీమిత్రలో ప్లాట్లు కొనబడును. No Brokers. 9553973999 / 6303049720.
NT-326614

WANTED

jobs Apply Now!

★ఒమేగా హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్లను, పిల్లలను చూసుకొనుటకు, ఇంటిపని, వంటపని చేయుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 20K. 8977639662 / 8977639663.
NT-338986-All

అర్జెంటుగా కావలెను

★మీ జిల్లాలోని మాకు ఉన్న కంపెనీలలో పనిచేయుటకు సూపర్‌వైజర్స్, హెల్పర్స్ స్త్రీ/పు అర్జెంటుగా కావలెను. రూము, భోజనం ఫ్రీ. Q: 7-డిగ్రీ, జీ॥ 16 వేల నుంచి 18 వేలు. యూనిఫామ్/డ్రెస్‌కోడ్/ఐడి కార్డు కోసం 3600/- చెల్లించాలి. వెంటనే సంప్రదించండి. సెల్ : 9701768362.
NT-326630

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552
HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్
- ఏకశిలా పార్క్ వద్ద బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ సత్యాగ్రహ దీక్ష

హనుమకొండ, డిసెంబర్ 28 : ఎన్నికల ముందు బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, కామారెడ్డి డిక్లరేషన్ పేరిట ఇచ్చిన హామీలు అమలుచేయాలని బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్ డిమాండ్ చేశారు. శనివారం హనుమకొండ ఏకాశిలా పార్క్ వద్ద బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు జక్కని సంజయ్ కుమార్ నేతృత్వంలో సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కుడికాల భాస్కర్ అధ్యక్షత జరిగిన కార్యక్రమంలో వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, సీనియర్ జర్నలిస్టు గడ్డం కేశవమూర్తి పాల్గొని పూలమాలలు వేసి దీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా జక్కని సంజయ్ కుమార్, వేణుగోపాల్ గౌడ్ మాట్లాడుతూ బీసీలంతా సంఘటితంగా పోరాటం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఇచ్చిన మాట ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతానికి రిజర్వేషన్లు పెంచాలని, లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఇప్పటి వరకు రాష్ట్రానికి ఒక బీసీ కూడా ముఖ్యమంత్రి కాకపోవడానికి కారణం బీసీల్లో ఐక్యత లేకపోవడమేనన్నారు. జనాభాలో సగ భాగం ఉన్న బీసీలను అన్ని పార్టీలు మోసం చేస్తున్నాయని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేసారు. కార్యక్రమంలో కుడా మాజీ చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్ యాదవ్, ఆల్ ఇండియా ఓబీసీ జేఏసీ చైర్మన్ సాయిని నరేందర్, జిలుకర శ్రీనివాస్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బోనగాని యాదగిరి గౌడ్, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ చందా మల్లయ్య, బీసీ సంరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఎదునూరు రాజమౌళి, బీసీ యూత్ గ్రేటర్ అధ్యక్షుడు ఏరుకొండ పవన్, బీసీ నాయకులు కోలా ప్రతాప్, బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వ్యాస భట్టు మధుసూదనరాజు, ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి జినుకల లక్ష్మణరావు, జిల్లాల అధ్యక్షులు గజవెల్లి మనోహర్, క్యాతం మహేందర్, ఊరగొండ మురళీగౌడ్, హనుమకొండ డివిజన్ అధ్యక్షుడు మహేందర్ పాల్గొన్నారు.

శిబిరం వద్ద మాట్లాడుతున్న వడ్లకొండ వేణుగోపాల్

మద్యం తాగి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

కాజీపేట, డిసెంబర్ 28 : నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం తాగి రోడ్లపై వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామని కాజీపేట సీఐ సుధాకర్ రెడ్డి హెచ్చరించారు. పట్టణంలో అర్ధరాత్రి మద్యం మత్తులో ఇతరులను ఇబ్బందులు పెట్టవద్దని సూచించారు. యువత రోడ్లపై వాహనాలను అతి వేగంగా నడుపొద్దని, కేకలు వేయవద్దని తెలిపారు. మైనర్‌లకు తల్లిదండ్రులు వాహనాలు ఇచ్చి రోడ్లపైకి పంపవద్దని సూచించారు. మద్యం మత్తులో వాహనం నడుపుతూ తనిఖీల్లో పట్టుబడితే జరిమానాతోపాటు, జైలుకు పంపిస్తామని హెచ్చరించారు.

కారుకు సైడు ఇవ్వలేదని ఒకరిపై దాడి

ఎల్కతుర్తి, డిసెంబర్ 28 : కారుకు సైడు ఇవ్వలేదని ఒకరిపై దాడి చేసి, దోపిడీకి పాల్పడిన ఘటన శనివారం సాయంత్రం జరిగింది. ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన సింగనబోయిన ఐలయ్య పని నిమిత్తం ధర్మసాగర్ వెళ్లి తిరిగి వస్తున్నాడు. అటువైపు నుంచే వస్తున్న ఓ కారుకు ఐలయ్య సైడ్ ఇవ్వనందున వెంబడించి అతడిపై దాడి చేయడమే కాకుండా సెల్‌ఫోన్, రెండు తులాల బంగారం ఎత్తుకెళ్లారు. దీంతో బాధితుడు ఎల్కతుర్తి పోలీసులకు ఫిర్యాదు చేయగా దాడి జరిగిన ప్రదేశాన్ని సీఐ పులి రమేశ్ సందర్శించి వివరాలు సేకరించారు.

గొర్రెపాటి మాధవరావు మృతికి సంతాపం

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 28 : సుధీర్ఘ రాజకీయ ప్రస్థానం కలిగి, 40 ఏళ్లుగా హక్కుల ఉద్యమంలో భాగస్వామిగా ఉన్న మానవహక్కుల వేదిక వ్యవస్థాపక సభ్యుడు, రాష్ట్ర మాజీ అధ్యక్షుడు గొర్రెపాటి మాధవరావు శనివారం ఉదయం నిజామాబాద్‌లో మరణించారు. ఆయన మృతికి మానవహక్కుల వేదిక తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించింది. సంతాపం తెలిపిన వారిలో మానవ హక్కుల వేదిక ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ అధ్యక్షుడు అద్దునూరి యాదగిరి, ప్రధాన కార్యదర్శి వనపాకల దిలీప్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ బాదావత్ రాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి టీ హరికృష్ణ తదితరులు ఉన్నారు.

స్వర్గ రథం వాహనాన్ని అందజేస్తున్న అరుణ-రాజేందర్ దంపతులు

గ్రామ పంచాయతీకి స్వర్గ రథం అందజేత

దామెర, డిసెంబర్ 28 : మండలంలోని ఓగులాపురం గ్రామ పంచాయతీకి కనుకుంట్ల అరుణ రాజేందర్ దంపతులు రూ.2లక్షల విలువ చేసే స్వర్గరథం వాహనాన్ని శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేశ్, మాజీ ఎంపీటీసీ దుబాసి శ్రీలతారాధాకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ ఆకుల కుమారస్వామి, మాజీ ఉపసర్పంచ్ దామెర శంకర్, ఆకుల కోఠి, మేడిపల్లి రవీందర్, ఆకుల రవీందర్, కనుకుంట్ల చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

పరకాలలో తెరుచుకోని పబ్లిక్ టాయిలెట్

- కొన్ని రోజులుగా తాళం వేసిన మున్సిపల్ సిబ్బంది
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

పరకాల, డిసెంబర్ 28 : గత ప్రభుత్వంలో బహిరంగ మల మూత్ర విసర్జ నిర్మూలనే లక్ష్యంగా పట్టణంలోని అమరధామం, వెల్లంపల్లి రోడ్డులోని దామెర చెరువు వద్ద రూ.లక్షలు వెచ్చించి పబ్లిక్ టాయిలెట్లను నిర్మించారు. అయితే, కొద్ది రోజులుగా తహసీల్దార్ రోడ్డులోని అమరధామం వద్ద ఉన్న పబ్లిక్ టాయిలెట్‌కు అధికారులు తాళం వేసి ఉంచుతున్నారు. దీంతో పట్టణానికి పలు పనుల మీద వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన పబ్లిక్ టాయిలెట్లకు మున్సిపల్ అధికారులు తాళం వేయడంలో ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదని పలువురు విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే పబ్లిక్ టాయిలెట్స్‌ను వినియోగంలోకి తీసుకువచ్చి, బహిరంగ విసర్జన నిర్మూలనకు కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

నిరుపయోగంగా ఉన్న పబ్లిక్ టాయిలెట్

ఉపాధి పనుల్లో తప్పులు లేకుండా చూడాలి

ఎల్కతుర్తి, డిసెంబర్ 28 : ఉపాధి హామీ పనుల రికార్డుల్లో తప్పులు జరుగకుండా చూసుకోవాలని ఈజీఎస్ సిబ్బందికి డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్ సూచించారు. ఉపాధి హామీ 15వ సామాజిక తనిఖీ కార్యక్రమం మండల కేంద్రంలోని రైతువేదికలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారం రోజులుగా మండలంలోని పలు గ్రామాల్లో సామాజిక తనిఖీ బృందం నిర్వహించిన తనిఖీ నివేదికను చదివి వినిపించారు. చాలా గ్రామాల్లో మస్టర్లలో జరిగిన పొరపాట్లను గుర్తించారు. అలాగే, పలు గ్రామాల్లో నాటిన మొక్కలు ఎండిపోవడంతో డబ్బులు రికవరీకి ఆదేశించారు. సమావేశంలో అదనపు పీడీ శ్రీనివాస్‌రావు, ఎంపీడీవో విజయ్‌కుమార్, డీవీవో నర్సింహారెడ్డి, ప్లాంటేషన్ మేనేజర్ పెద్ది శ్రీనివాస్, డీఆర్డీవో ఈసీ శ్రీధర్, ఏపీవో అనిత, ఎస్ఆర్‌పీ రజిత, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఆర్‌డీఏ పీడీ శ్రీనివాస్

బీఆర్ఎస్ నాయకుడిని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా

బాధితుడికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

నడికూడ, డిసెంబర్ 28 : మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు నల్ల రాజిరెడ్డి అనారోగ్యంతో వరంగల్‌లోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతుండగా పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శనివారం పరామర్శించారు. అనారోగ్యానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు నిమ్మగడ్డ వెంకటేశ్వర్‌రావు తదితరులు ఉన్నారు.

అడ్రినల్ గ్రంథికి లాప్రోస్కోపిక్ చికిత్స

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 28 : అడ్రినల్ కణతిని లాప్రోస్కోపిక్ పద్ధతిలో తొలగించి రోగి ప్రాణాలను కాపాడినట్లు హనుమకొండలోని శ్రీనివాస కిడ్నీ సెంటర్ యూరాలజిస్ట్ డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన నాంపల్లి మానస(31) ఎడమవైపు కడుపు నొప్పితో వివిధ దవాఖానల్లో చికిత్స పొంది, చివరికి తమ హాస్పిటల్‌కు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. రోగికి ఎడమ అడ్రినల్ గ్రంథిలో కణతి ఉందని నిర్ధారించుకుని, లాప్రోస్కోపిక్ పద్ధతిలో మూడు గంటల పాటు శ్రమించి కణతిని తొలగించినట్లు తెలిపారు. హైదరాబాద్ తర్వాత హనుమకొండలోనే ఈ తరహా ఆపరేషన్ తొలిసారి చేసినట్లు పేర్కొన్నారు. సర్జరీలో డాక్టర్ రాంప్రసాద్ రెడ్డితో పాటు డాక్టర్ అభినయ్, డాక్టర్ ప్రభురామ్, అనస్తీషియా వైద్యుడు సామ్రాట్ పాల్గొన్నారు.

మానసతో డాక్టర్ రాంప్రసాద్‌రెడ్డి

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

హనుమకొండ, డిసెంబర్ 28 : హనుమకొండ టౌన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఆదివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని టౌన్ ఆపరేషన్ డీఈ జీ సాంబారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. అభివృద్ధి పనుల్లో భాగంగా మడికొండ సబ్‌స్టేషన్ కడిపికొండ 11 కేవీ పరిధిలోని కడిపికొండ టౌన్, ఆర్‌జీకే కడిపికొండ, సూర్యకుటీర్, అయోధ్యాపూర్, బోడగుట్ట, భట్టుపల్లి, కొత్తపల్లి తదితర ప్రాంతాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

30న అఖిలభారత పెన్షనర్ డే వేడుకలు

హనుమకొండ, డిసెంబర్ 28 : అఖిల భారత 17వ పెన్షర్స్ డే వేడుకలను ఈ నెల 30న నిర్వహించనున్నట్లు తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కుందూరు గోపాల్‌రెడ్డి, సెక్రటరీ ఏ సత్యనారాయణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హనుమకొండలోని కార్యాలయంలో జరిగే వేడుకలకు రాష్ట్ర సంఘం అధ్యక్షుడు జీ దామోదర్‌రెడ్డి, సెక్రటరీ జనరల్ చిలువేరు చంద్రశేఖర్ ముఖ్యఅతిథులుగా హాజరవుతారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శరత్ కంటి దవాఖాన, ఏకశిలా దవాఖాన ఆధ్వర్యంలో కంటి, గుండెకు సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పిస్తారని తెలిపారు. అలాగే, సీనియర్ పెన్షనర్లను సన్మానించనున్నట్లు వివరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పెన్షనర్లు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రతిభను గుర్తించేందుకే సీఎం కప్ క్రీడలు

- పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి
- కలెక్టర్ తో కలిసి జేఎన్ఎస్‌లో క్రీడల పరిశీలన

హనుమకొండ చౌరస్తా, డిసెంబర్ 28: క్రీడాకారుల్లోని ప్రతిభను గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఎంతో దోహదపడతాయని పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. సీఎం కప్-2024లో భాగంగా రాష్ట్రస్థాయి పోటీలు హనుమకొండలోని జేఎన్ఎస్‌లో శుక్రవారం ప్రారంభం కాగా, రెండో రోజు శనివారం జరిగిన హ్యాండ్‌బాల్, సెపక్‌తక్రా పోటీలను ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కలెక్టర్ పీ ప్రావీణ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్‌ఖాన్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు హ్యాండ్‌బాల్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, క్రీడలను వీక్షించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ గ్రామీణ క్రీడాకారులను ప్రపంచస్థాయి గుర్తింపు తీసుకురావడం కోసం క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రీడా శాఖ అధికారి గుగులోత్ అశోక్‌కుమార్ నాయక్, ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, కోచ్‌లు పాల్గొన్నారు.

హ్యాండ్‌బాల్ ఆడుతున్న కలెక్టర్ ప్రావీణ్య, ఎమ్మెల్యే నాయిని

సెపక్‌తక్రా పోటీల్లో తలపడుతున్న క్రీడాకారులు

కళాకారుడిని సత్కరిస్తున్న నిర్వాహకులు

కొనసాగుతున్న నాటకోత్సవాలు

రెండో రోజు విజయానిరుద్దం ప్రదర్శన

హసన్‌పర్తి, డిసెంబర్ 28 : రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ, తెలంగాణ సంగీత నాటక అకాడమీ, చలనచిత్ర అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో భీమారంలోని వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో జరుగుతున్న పందిళ్ల శేఖర్‌బాబు స్మారక నాటకోత్సవాలు కొనసాగుతున్నాయి. తెలంగాణ నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సదానందం అధ్యక్షతన రెండో రోజు శనివారం సాయంత్రం 6 గంటలకు వరంగల్ స్టార్ బ్రదర్స్ సాంస్కృతిక కళా పరిషత్‌కి చెందిన డాక్టర్ జంధ్యాల సుబ్బలక్ష్మి రచించిన విజయానిరుద్దం పౌరాణిక పద్యనాటకాన్ని దేవరాజు రవీందర్‌రావు దర్శకత్వంలో ప్రదర్శించారు. అనంతరం యోగా గురువు పరాంకుశం దయాకర్‌ను సంస్థ సభ్యులు ఘనంగా సత్కరించారు. కాగా, నాటకంలోని సన్నివేశాలు ప్రజలను అలరించాయి. కార్యక్రమంలో పందిళ్ల రమేశ్‌బాబు, గంట రవికుమార్, బండారి మొగిలయ్య, రామోజు సుందరమూర్తి, రాధారపు సంజీవరెడ్డి, మారెడోజు సదానందాచారి, శ్రీధర్ స్వామి, జిల్లా నాటక సమాజాల సమాఖ్య అధ్యక్షుడు ఓడపెల్లి చక్రపాణి, సురభి కొండల్‌రావు, రమాలక్ష్మి, శైలజ, బాలాజీ, రమేశ్, సీత, వెంకటేశ్వర్లు, ప్రసాద్, నాగరాజు, రామదాసు, లక్ష్మణమూర్తి, మధు, రవీందర్, నరేందర్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

న్యూశాయంపేట, డిసెంబర్ 28 : సైబర్ నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని సుబేదారి ఎస్సై ఫణి సూచించారు. న్యూశాయంపేట జాగీర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాగృతి పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గంజాయి, డ్రగ్స్, గుట్కా మత్తు పదార్థాల నిర్మూలనపై శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు సూచించిన విధంగా పిల్లలు నడుచుకోవాలన్నారు. రోడ్డు దాటేటప్పుడు ప్రమాదాల బారిన పడకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే 100 డయల్, షీ టీం, తల్లిదండ్రులకు సమాచారం ఇవ్వాలన్నారు. కాలనీల్లో గంజాయి అమ్మినా, సేవించినా 87125 84473 నంబర్‌కు సమాచారం అందించాలని సూచించారు. సైబర్ నేరాలకు గురైతే 1930లో ఫిర్యాదు చేయాలని తెలిపారు. అంతకుముందు జాగృతి బృందం పలు పాటలతో అలరించారు. కార్యక్రమంలో హెచ్ఎం జే సరోజ, ఉపాధ్యాయులు, కళాబృందం ఇన్‌చార్జి నాగమణి, వెంకటేశ్వర్లు, రత్నయ్య, పూల్ సింగ్, శ్రీనివాస్, నారాయణ, విక్రమ్, రాజు, చిరంజీవి పాల్గొన్నారు.

'దర్గ్యా నాయక్ స్ఫూర్తితో పోరాడాలి'

కాజీపేట, డిసెంబర్ 28 : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, గిరిజన ముద్దు బిడ్డ జాటోత్ దర్గ్యా నాయక్ స్ఫూర్తితో గిరిజనులు తమ హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి వాంకుడోత్ వీరన్న పిలుపునిచ్చారు. కాజీపేట 61వ డివిజన్ పరిధి ఫాతిమానగర్ చౌరస్తాలో జాటోత్ దర్గ్య నాయక్ సంతాప సభను శనివారం విస్లావత్ చక్రు అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా వీరన్న పాల్గొని దర్గ్యా నాయక్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఎందరో గిరిజన యోధులు పాలు పంచుకున్నారు. రజాకార్లకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహాయోధుడు జాటోత్ దర్గ్యా నాయక్ అని అన్నారు. ఆయన సంతాప సభను గిరిజన సంఘం ఆధ్వర్యంలో జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం తెలంగాణ గిరిజన సంఘం కాజీపేట మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బానోత్ సురేశ్, బోడ సోమ్లు, నారియా, సోములు, గుగులోత్ శంకర్, భూక్యా రాజు, నరసింహ, బాలు, మోహన్, ప్రజా సంఘాల నాయకులు ఓరుగంటి సాంబయ్య, జంపాల రమేశ్, తొట్టే మల్లేశం పాల్గొన్నారు.

ఫాతిమానగర్‌లో దర్గ్యా నాయక్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీరన్న నాయక్

తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న డీబీఎఫ్ నాయకులు

'రైతు డిక్లరేషన్ హామీలు అమలు చేయాలి'

హసన్‌పర్తి, డిసెంబర్ 28 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ప్రకటించిన వరంగల్ రైతు డిక్లరేషన్ హామీలను వెంటనే అమలు చేయాలని డీబీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేశ్ డిమాండ్ చేశారు. మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమిలేని ఉపాధి కూలీ రైతులకు ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో డీబీఎఫ